స్వరాష్ట్రంలో.. సగర్వంగా వేడుకలు

తెలంగాణ ఏర్పడి పదేండ్లైన సందర్భంగా ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జరిగాయి. బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరుల ఖ్యాతిని కీర్తించారు. బీసీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఉపేంద్ర, కె.కిశోర్‌గౌడ్, శుభప్రద్ పటేల్, ఇన్‌చార్జి అసిస్టెంట్ సెక్రటరీ జి.సతీశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.
- ఖైరతాబాద్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిమ్స్‌లో వైద్యులు, ఉద్యోగులు నిర్వహించారు. జాతీయ జెండాను డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ రాకేశ్, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.
- ఖైరతాబాద్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో వేడుకల్లో పాల్గొన్న శంషాబాద్ నాయకులు

మణికొండ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించి సంబురాలు జరుపుకుంటున్న చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు

మణికొండలో బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం

నార్సింగి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జెండా ఎగరవేస్తున్న చైర్మన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాలవిజయ్‌బాబు, కమిషనర్ ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్లు దుర్గేశ్‌యాదవ్, లక్ష్మిప్రవళిక, లంకల పద్మవీరరెడ్డి, కుతాడి నరేశ్, శివారెడ్డి, సునీత, యాదమ్మ, కోఆప్షన్ సభ్యులు, డీఈఈ నర్సింహ్మారాజు, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ యోగేశ్ పాల్గొన్నారు.
- మణికొండ

రాజేంద్రనగర్ / ఖైరతాబాద్ / జూబ్లీహిల్స్: అరవై ఏండ్లల్లో, మునుపెన్నడూ జరగని అభివృద్ధి.. స్వీయ పరిపాలనలో తెలంగాణలో సాధ్యమైంది. ఓవైపు తాగునీటి ప్రాజెక్టుల పరవళ్లు, మరో వైపు ఐటీ సెజ్‌ల విస్తరణలు, ఊరూవాడల్లో రోడ్లు, హరిత వనాలు, ఆడపడుచు నుంచి పుట్టిన బిడ్డ వరకు, వృద్ధాప్యంలో కొండంత అండగా ఉంటూ.. ఒంటరి మహిళలకు చేయూతతో విద్యా, ఉద్యోగాలతో పాటు అనేక ఆదర్శనీయమైన సంక్షేమ పథకాల పాలనతో పదేండ్ల పాటు తెలంగాణ ప్రజలకు సేవలందించిన బీఆర్ఎస్ సర్కారు సుస్థిర పాలనలో.. సగర్వంగా రాష్ట్రావతరణ వేడుకలను జరుపుకున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మొదటిసారిగా రాష్ట్ర అవతరణ వేడుకలు రాజేంద్రనగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల వ్యాప్తంగా ఉత్సాహంగా ఆదివారం జరుపుకున్నారు.

తెలంగాణ భవన్ వేడుకల్లో ..

శంషాబాద్ రూరల్ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌తో పాటు శంషాబాద్ జడ్పీటీసీ తన్వి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నీరటి రాజుముదిరాజ్, దిద్యాల శ్రీనివాస్, కొన్న మొల్ల శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవం ఆదివారం శంషాబాద్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్వి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో మున్ని, వైస్ ఎంపీపీ నీలంనాయక్, అధికారులు పాల్గొన్నారు. మండలంలోని సుల్తాన్‌పల్లి, మల్కారం, నర్కూడ, ఘాన్సి మియాగూడ, పాలమాకుల, పిల్లోనిగూడల్లో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

శంషాబాద్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ సుష్మ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. 25 వార్డుల్లో కౌన్సిలర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, కమిషనర్ సుమన్‌రావు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

బంజారాహిల్స్, జూన్ 2: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బంజారాహిల్స్‌లోని తమ క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు. బంజారాహిల్స్ రోడ్ నం 12లోని ఏసీబీ కార్యాలయంలో ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ జెండా ఎగురవేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నం.46లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ ప్రాంగణంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏవీఆర్ఎన్ రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పాచక్రపాణి, డీన్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల త్యాగాలు చారిత్రాత్మకం

తెలంగాణ ప్రజల త్యాగాలు చారిత్రాత్మకమని పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రాజాబహుదుర్ వెంకటరామిరెడ్డి పోలీస్ అకాడమీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె.. పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, నర్మద, పీఎస్ఆర్ మూర్తి, సహాయ డైరెక్టర్లు, డీఎస్పీలు సిబ్బంది పాల్గొన్నారు.
- బండ్లగూడ

బండ్లగూడ, జూన్ 2: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో మేయర్ లత, కమిషనర్ శరత్‌చంద్ర, ప్రజాప్రతినిధులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ శరత్‌చంద్ర, టీఎంసీ, అధికారి శ్రీలత, గ్రూప్ సంఘుల సభ్యులతో కలిసి మూడు బస్సుల్లో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌కి తరలివెళ్లారు.

తెలంగాణ భవన్‌లో ఫొటోఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హిమాయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ భవన్‌లో అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జె.హేమలతయాదవ్, బీఆర్ఎస్ నాయకులు జె.బాబుయాదవ్, శ్రీకాంత్ యాదవ్, జి.కమల్, రఘు, రాములు, ఇక్బాల్ అత్తాస్, నవీన్, శ్రీధర్, సయ్యద్ బిన్ ఖార్వన్ పాల్గొన్నారు.
- హిమాయత్‌నగర్

ఖైరతాబాద్ పోలీసు స్టేషన్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా వందనం చేస్తున్న సీఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది.
- ఖైరతాబాద్



బంజారాహిల్స్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

జూబ్లీహిల్స్‌లోని అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ ప్రాంగణంలో ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

శంషాబాద్ రూరల్ : కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ జయమ్మ



శంషాబాద్ రూరల్ :మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్ సుష్మ

జాతీయ జెండా ఎగరవేస్తున్న డివిజన్ అధ్యక్షుడు వనం శ్రీరామ్‌రెడ్డి - అత్తాపూర్

జూబ్లీహిల్స్: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 2: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. గత నెల 27న రాత్రి కాటేదాన్ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో ఓ వ్యక్తి పడి ఉన్నట్లు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అపస్మారకస్థితిలో పడి ఉన్నాడన్నారు. చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని పోలీసులు తెలిపారు. 40-45 ఏండ్లు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడి సంబంధికులు 94906 17459, 87125 68230లో సంప్రదించాలని సూచించారు.

వైద్యుడిపై దాడి

వెంగళరావునగర్, జూన్ 2: వైద్యుడిపై దాడికి పాల్పడ్డ ఘటన మధురానగర్ పీఎస్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో జరిగింది. స్టేట్‌హోం ఎదురుగా ఉన్న రాజా నర్సింగ్‌హోంలో డాక్టర్ సి.విజయ్‌కుమార్ 1న డ్యూటీలో ఉండగా.. ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు. ఒకరి కుడిచేతికి గాయమై రక్తస్రావమైంది. పరిశీలించాక.. సర్కారు దవాఖానకు వెళ్లాలని సూచించారు. దీంతో ఆవేశానికి లోనైన వారు డాక్టర్‌పై దాడికి పాల్పడ్డారు. ఎడమ చెవి, కడుపుపై పిడిగుద్దులతో కొట్టడంతో డాక్టర్ కుప్పకూలిపోయారు. వైద్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే మాగంటి జన్మదిన వేడుకలు

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జన్మదిన వేడుకలను బోరబండలో ఘనంగా నిర్వహించారు. మధురానగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు ఎం.ఆనంద్‌కుమార్‌తో పాటు పలువురు కేక్ కటింగ్‌లో పాల్గొన్నారు. యూనుస్, నర్సింహగౌడ్, కృష్ణారెడ్డి, తిరుపతయ్య, ఫక్రుద్దీన్, నర్సింహ, సందీప్, నసీరుద్దీన్, యసుఫ్, జాఫర్, మహబూబ్, రవి, కుమార్, ఘని, షాకీర్, నజీముద్దీన్, రఫీక్, ఖాజా, విజయ్, ఖాసిం తదితరులున్నారు.
- ఎర్రగడ్డ

నోట్‌బుక్స్ పంపిణీ..

షేక్‌పేట్ డివిజన్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం చిన్నారులకు నోట్‌బుక్‌లను అందించారు. కార్పొరేటర్ రాజ్‌కుమార్, సాయిగౌడ్ పాల్గొన్నారు.
- షేక్‌పేట్

దొంగలను ఎదిరించి.. పోలీసులకు అప్పగించి

సాహస యువకుడికి పోలీసుల అభినందనలు

వెంగళరావునగర్, జూన్ 2: ఇద్దరు ఆగంతకులు ఓ హాస్టల్ వద్దకు వచ్చి, బంధువుల అడ్రస్ తెలియడం లేదని.. సెల్ ఫోన్ ఇస్తే కాల్ చేసి వెంటనే ఇస్తామని చెప్పారు. కాల్ చేసి ఇస్తారు కదా అని ఓ యువకుడు ఫోన్ ఇవ్వడంతో బైక్‌పై పరారయ్యేందుకు యత్నించారు. సదరు యువకుడు ప్రాణాలకు తెగించి, ధైర్యంతో వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. వివరాల్లోకి వెళితే..

వెంగళరావునగర్‌కాలనీ ప్రధాన రోడ్డుపై ఉన్న లక్కీహాస్టల్ వద్దకు ఆదివారం ఉదయం 7.30 గంటలకు నంబర్ ప్లేట్ లేని బైక్‌పై ఇద్దరు అపరిచితులు వచ్చారు. బంధువుల అడ్రస్ తెలియడం లేదని.. ఫోన్ ఇస్తే మాట్లాడి ఇచ్చేస్తామని నిర్వాహకుడు పల్లపోతు జాషువా కుమార్‌కుమార్‌ను అడిగారు. నంబర్ డయల్ చేసినట్లు నటించి.. బైక్ స్టార్ట్ చేసి పారిపోయేందుకు యత్నించారు. అడ్డగించిన జాషువాకుమార్‌పై దొంగలు కత్తితో దాడికి పాల్పడ్డారు. అయినా సాహసంతో ఇద్దరినీ పట్టుకున్నాడు. బైక్ తాళం చెవులను లాక్కోవడంతో జాషువా కుమార్‌పై దాడికి దిగారు. నిందితుల నుంచి తనను కాపాడుకోవడానికి ప్రతిఘటిస్తున్న సందర్భంలో హాస్టల్ సిబ్బంది అక్కడికి చేరుకొని నిందితులను పట్టుకున్నారు. దొంగలను మధురానగర్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జాషువా కుమార్ ధైర్యసాహసాలను స్థానికులు, పోలీసులు అభినందించారు.

దొంగలను ప్రతిఘటిస్తున్న జాషువా కుమార్

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్రకుమార్ అన్నారు. ఆదివారం మధురానగర్ ఇండోర్ స్టేడియంలో కొవిడ్ సమయంలో పనిచేసిన పల్మనాలజీ వైద్యుల సేవకు గుర్తుగా రాష్ట్రస్థాయి బ్యాడ్మింటర్ చాంపియన్ షిప్ నిర్వహించారు. యశోద దవాఖాన వైద్యుడు డాక్టర్ హరికిషన్, మహిళా విభాగంలో ఎర్రగడ్డ ఛాతీ దవాఖాన డాక్టర్ కిరణ్మయి విజేతలుగా నిలిచారు. ఉస్మానియా పల్మనాలజీ వైద్యులు ఎం.నరేందర్, శ్రీనివాస్, రాజీవ్, కరుణాకర్, కార్తీక్, కీర్తి, కిరణ్మయి ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. - వెంగళరావునగర్

సాయం చేస్తానని..బ్యాగు కొట్టేశాడు

ఖైరతాబాద్, జూన్ 2: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై స్టాళ్లలో తన ఉత్పత్తులను అమ్మేందుకు వచ్చిన ఓ మహిళ బ్యాగు చోరీకి గురైంది. స్టాల్ వరకు బ్యాగును మోసుకెళ్తానని చెప్పిన ఓ బాలుడు సైకిల్‌పై పెట్టుకొని ఉడాయించాడు. ఈ ఘటన ఆదివారం ట్యాంక్‌బండ్‌పై జరిగింది. ట్రాఫిక్ సీఐ వై.రాజశేఖర్ వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన స్వరూప మిల్లెట్ ఉత్పత్తుల స్టాల్ కోసం అనుమతి తీసుకున్నారు. శనివారం ఆమెతో పాటు మరో ఇద్దరు బస్సు దిగి నేరుగా బ్యాగులను తీసుకొని ట్యాంక్‌బండ్ వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో సైకిల్‌పై వెళ్తున్న 12 ఏండ్ల బాలుడు వీరిని గమనించి సాయం చేస్తానని, బ్యాగులను తన సైకిల్‌పై పెట్టాలని కోరాడు. స్టాల్ వరకు తీసుళ్లాడు. నీరు తాగేందుకు స్వరూప, ఆమె వెంట వచ్చిన వారు పక్కకు వెళ్లగా, ఓ బ్యాగును తీసుకొని ఉడాయించాడు. అయితే ఎన్టీఆర్ గార్డెన్ వద్ద ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి పక్కన ఓ బ్యాగు అనుమానాస్పదంగా ఉండడాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ సాయికిరణ్ గుర్తించాడు. పరీక్షించగా, అందులో మిల్లెట్ తినుబండారాలతో పాటు వారి అడ్రస్, ఫోన్ నంబరును తీసుకొని బాధితులకు సమాచారమిచ్చాడు. అనంతరం పీఎస్‌కు స్వరూపను పిలిపించి సీఐ రాజశేఖర్ నేతృత్వంలో బ్యాగును తిరిగి అప్పగించారు. ట్రాఫిక్ పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. సీసీ ఫుటేజీలను పరిశీలించగా, ఓ బాలుడు బ్యాగుతో సంచరించడం స్పష్టంగా కనిపించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి ఆ బాలుడి గుర్తించే పనిలో పోలీసులు పడ్డారు.

బాధితురాలికి బ్యాగును అప్పగిస్తున్న సీఐ రాజశేఖర్, కానిస్టేబుల్ సాయికిరణ్

రాజేంద్రనగర్ సర్కిల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఉప కమిషనర్ రవికుమార్

విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి జీవితంలో స్థిరపడి సమాజానికి మంచి సేవలు అందించాలని ఐ-ఫోక్స్ సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ వాసుదేవాశర్మ సూచించారు. సోహం అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడలోని కేశవ్‌మెమోరియల్ ఆడిటోరియంలో టాలెంటోత్సవ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు చేసిన నృత్యగానం, సంప్రదాయ యోగాకృతులతో చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. - హిమాయత్‌నగర్

సంఘ సేవకుడు యనమల రాజు జన్మదినం సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కస్తూర్బా ట్రస్ట్‌లో అనాథ వృద్ధులకు అల్పాహారం అందజేశారు. - బండ్లగూడ

ఎస్ఎస్ఎస్వీ పాఠశాల చైర్‌పర్సన్ శిరీష భవాని శంకర్ శ్రీకృష్ణా నగర్‌లోని శ్రీసాయిసరస్వతి విద్యానికేతన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- జూబ్లీహిల్స్